# ఆరిన జ్యోతి

రచన:
శ్రీ వెంకటరత్నం

డాక్టర్ నాకు బ్రతకాలని లేదు. నన్ను బ్రతికించటానికి ప్రయత్నించకండి, నాకీలోకంలో ఇక చోటు లేదు. నాకోసం కన్నీరు కార్చేవారు కూడా ఎవరూ లేరు. అంతలోనే చిన్నవిషాధపు నవ్వు నవ్వి... ఈ జ్యోతి ఎప్పుడో ఆరిపోయింది. హూ...అరె నాపేరు మీకు తెలీదుకదూ! నాపేరేనండీ 'జ్యోతి' పాపం మానాన్న నన్ను ఎంతో గారాబంగా పెంచేరు. నేను సంధ్యా సమయం అవుతుండగా పుట్టేనుట అందుకే ఇంటికి వెలుగును ప్రసాదించేవని కలకాలం జ్యోతిలా వెలగాలని ఒకరికి వెలుగును ప్రసాదించాలని ఆ పేరు పెట్టుకున్నారు. అందులోనే ఏడుస్తూ......అయినా ఆ పేరు నిలబెట్టుకునే అర్హత లేదు డాక్టర్. ఒక వేళ నన్ను మీరు బ్రతికించినా ఈ సంఘం నన్ను నిలవనియ్యదు. కుక్క-కన్న హీనంగా చూస్తారు. 'సిస్టర్'-కన్న వారికే దూరమయ్యేను, చిన్నప్పటినుంచి ప్రేమించిన వ్యక్తి దూరమయ్యేరు. ఇక ఎవరికోసం బ్రతకాలి? నాజీవితం నాశనంచేసి నన్ను దిక్కు-లేని దానిలా వదిలేసేరు. నన్నుచూసి నామీద జాలిచూపేవారు ఏ ఒక్క-రూ లేరు. అంతలోనే ధైర్యం చేసుకొని...... నేను బ్రతకాలి, నా పాప కోసం బ్రతకాలి. పాపను ఒకసారి చూపాలి అంటూ పెద్దకేకలు వేస్తూ బెడ్ మీంచి లేచి వెళ్ళిపోయింది జ్యోతి.

అప్పుడే మందుగ్లాసు పట్టుకొనివస్తున్న మాలతి (సిస్టర్) జ్యోతిని ఆపలేక పోయింది. ఎన్నో విధాల ప్రయత్నించి ఆమెను రూముకు తీసుకు వెళ్ళి బెడ్ మీద వేసింది. జ్యోతి మూసినకన్ను తెరవలేదు మాలతి గాభరాగా డాక్టర్ దగ్గరకు పరుగెత్తింది.

డాక్టర్...శ్రీధర్, మాధవి మాట్లాడుకుంటూ మధ్యలో చలోక్తులు వేసుకుంటూ నవ్వుకుంటున్నారు.

మాధవి ఎవరో పాఠకులకు వివరించాలి కదూ!

♦ ♦ ♦ ♦

మాదవి గొప్పింటిబిడ్డ, శ్రీధర్, మాదవి ఒకే కాలేజీలో చదువుకున్నారు. ఆమె అందాలను ఒక్క-మాటలో చెప్పాలంటే అపరంజి బొమ్మ. వారిరువురూ ఒకరినొకరు ఘాడంగా ప్రేమించుకున్నారు. వాళ్ళప్రేమ లతవలె అల్లుకొంది: వాళ్లు డాక్టరుగా ఒకే వూరిలో పనిచేస్తున్నారు. వాళ్ళ ప్రేమ ఇప్పుడు పెళ్ళివరకు దారితీసింది. అందుకు పెద్దల అంగీకారం కోసం ఎదురుచూస్తున్నారు.

డాక్టర్!......లోపలికి ప్రవేశించబోయే మాలతి మధ్యలో ఆగిపోయింది. శ్రీధర్, తలపైకెత్తి రమ్మన్నట్లు సంజ్ఞ చేసేడు.

సార్!... నిన్న మీరు తీసుకువచ్చిన పేషెంటు రాత్రినుంచి కలవరిస్తుంది. తనంతట తనే బెడ్ మీంచి లేచి వెళ్ళిపోతున్నది. ప్రస్తుతం మూసిన కన్ను తెరవటం లేదు ఆతృతగా ఏకరువు పెట్టింది మాలతి.

శ్రీధర్ సెతస్కోపు పట్టుకొని మాధవి వెంటరాగా తనకర్తవ్యం నెరవేర్చటానికి బయలుదేరేడు. 22 వ వార్డులో తనరాత్రి తీసుకువచ్చిన పేషెంటు దగ్గరకు వెళ్ళేడు. తన కళ్ళను తనే నమ్మలేకపోయాడు. తను రాత్రి తీసుకువచ్చిన పేషెంటు అవునా! కాదా! అన్న సందిగ్ధంలో పడ్డాడు. ఒక్క-సారి జ్యోతి అని అరవాలని అనుకున్నాడు. కాని తన హోదా తన్ని నిలదీసింది. తను ఎందుకు వచ్చిందో, అన్న సంగతి మరచి పోయేడు. మాధవి పిలుపుతో అసలు ప్రపంచంలోకి వచ్చినట్లు ఉలిక్కి-పడి కంటినుండి రెండు బిందువులు నేలరాల్చేడు.

---

అవి నీటిలో బ్రతకవచ్చును - అంగవైకల్యంతో బ్రతకవచ్చును ఆపుక్న పోగొట్టుకున్న తరువాత కూడ ఊపిరి పీల్చి జీవించవచ్చును. కాని దరిద్రంలోనూ, అశుభ్ర లోనూ బ్రతకటం చాలాకష్టం.

* * * *

మొగాడయిన ప్రతివాడూ, మొగుడు కావటానికి అర్హుడు కాదు...అ మాటకొస్తే భార్య కాకుండా బ్రతకగల్గిన అర్హత స్త్రీకి అసలే లేదు.

* * * *

తనకోసం మగవాళ్ళు తన్నుకు చావడం కన్న తృప్తి స్త్రీకి జీవితంలో లేనేలేదు.

[—'రాగజలధి' నుండి]

* * * *

ప్రేమ అనేది ఉజ్జ్వల దీపకళిక లాంటిది. రెండుచేతలూ అడ్డుపెట్టుకొని రక్షించుకుంటూ వస్తేనే అది-నిలుస్తుంది. లేకపోతే ప్రమాదం తప్పదు.

[—'దీపకళిక' నుండి]

—తామాడ రామాయమ్మ.

అప్పటికి అయిందని అనిపించి ఆ పేషంటును మాధవికి అప్పజెప్పేడు.

మాధవి! ఎలాగయినా ఆమెను బ్రతికించాలి తప్పకుండా, ఎంత డబ్బు అయినా నేను ఖర్చు పెడతాను. ఆమెకు తగిన ఏర్పాట్లుచేసి బ్రతికించు, నేను ఇక ఉండలేను, వస్తా అని అక్కడనుంచి వెళ్లిపోయేడు.

డాక్టర్ మాధవి తన పని ముగించి రూమ్ చేరుకుంది శ్రీధర్ రెండుచేతులతో తన తలని నొక్కుకుంటూ దీర్ఘాలోచనలో మునిగిపోయేడు.

శ్రీధర్! ఏం అలాగున్నావు.

మాధవీ! ఆమెకు ఎలాగుంది. బ్రతుకుతుందా దీనంగా కంటి నీళ్ళు కారుస్తూ చిన్న పిల్లాడిలా అడిగేడు.

శ్రీధర్! ఆమెకు మరేం భయంలేదు. ప్రస్తుతం ప్రిగ్నెంటు. ఆమె నీకు తెలుసా!......

మాధవి......మాధవి......

మాధవీ! ఆమె జీవితం పాడవటానికి ఎంతోమంది ఉన్నారు. అందులో నేను ఒకడిని. నానుంచి ఆమె జీవితం నాశనమయింది. మాధవీ!......నిజంగా ఆమె జ్యోతే. ఎప్పుడూ కళకళ లాడుతూ తిరుగుతూ ఉండేది. ఇప్పుడు ఆ కళాకాంతులన్నీ పోయి ముఖం పాలిపోయింది చూడు. నిగనిగలాడే వినీలకుంతలాలు పీచులా తయారయింది. ఆమె జీవితగాథ చెబుతాను విను.

♦ ♦ ♦ ♦

బావా! ఇంకా లేవలేదా! ఈరోజు దీపావళీ పండుగ ఆదేంటి బావా! అందరూ లేచి పండుగ చేసుకుంటే నీకు ఇంకా తెల్లవార లేదా! అంటూ ముసుగు తీసింది.

జ్యోతి తెల్లారే స్నానంచేసింది. నీలంరంగు సారీ దానికి మేచ్ అయే బ్లౌజు వేసుకుంది. చక్కగా వదులుగా వాల్జడ వేసుకుంది. ఎంతో అందంగా తయారయింది.

శ్రీధర్ ఆమెను చూస్తూ వుండిపోయేడు.

ఆడేంటి బావా! అలా చూస్తు వుండిపోయేవు. లే బావా! నీకోసం ఎంత సేపటినుంచో అత్తా, అమ్మ అందఱూ ఎదురు చూస్తున్నారు.

వస్తున్నాను జ్యోతీ!అంటూ బెడ్ విడిచి లేచి తన దిన చర్యముగించి డ్రెస్ చేసుకున్నాడు. అద్దం ముందు నిలుచుని క్రాఫ్ సరిచేసుకుంటూ తలుపు దగ్గర నుంచున్న జ్యోతిని చూస్తూ! అమ్మాయిగారు ఈవేళ ఇంత యూషారుగా ఉన్నారే! అచ్చు పెళ్ళికూతురులా తయారయేరే! ఆ పెళ్ళికొడుకు ఎవరో చూపిస్తారా?

పో...బావా...నీకు ఎప్పుడూ వేళాకోళంగానే ఉంటుంది.

అమ్మా! జ్యోతీ!...ఇలారా అన్న తల్లి పిలుపుతో ఆమె వెళ్ళిపోయింది.

♦ ♦ ♦ ♦

జ్యోతిని శ్రీధర్‌కిచ్చి పెళ్ళిచెయ్యాలని నిశ్చయించుకున్నారు ఆమె తల్లి దండ్రులు.

సాయంత్రం 5 గం॥ అయింది. శ్రీధర్, జ్యోతి ఎంతో యుషారుగా బజారు నుంచి వచ్చేరు. వాళ్ళిద్దరిని చూస్తూ ఎంతో మురిసిపోయేరు.

7 గం॥ అయింది. జ్యోతి వరుసగా దీపాలు అమురుస్తున్నది. తను కూడా ఆమెకు సాయంచేస్తూ మధ్యలో ఏడిపిస్తూ దీపాలు అమర్చటం పూర్తిచేసేరు. ఆ దీపాల కాంతిలో జ్యోతి ఎంతో అందంగా కనిపించిది శ్రీధర్‌కి. ఎన్ని జన్మలకయినా ఆమెను చేసుకోవాలన్ని ఘాడంగా అనుకున్నాడు.

ఇద్దరూ కలసి సరదాగా మందుగుండ సామాన్లు కాల్చుతున్నారు.

ఆ అదను చూసుకొని 'లక్ష్మీపతిగారు' (జ్యోతి తండ్రీ) చెల్లెలు 'సుభద్రమ్మ' (శ్రీధర్ తల్లి) దగ్గరకు వెళ్ళేరు.

అమ్మా! సుభద్రా! ఈ ఏడు జ్యోతికి పెళ్ళిచెయ్యాలని అనుకొంటున్నాము. నాకు ఎవరూలేరు! నీకు కూడా ఎవరూ లేరుకదా! వాడు, నువ్వు, కూడా నాదగ్గరే వుందురుగాని. జ్యోతిని నీ ఇంటికోడలుగా చేసుకో అమ్మా!

అన్నయ్యా! వాడికి తండ్రి ఎలాగూ లేరు. ఉన్న తల్లిని కూడా పోగొట్టుకోమంటావా? జ్యోతి నక్షత్రం మంచిది కాదన్న సంగతి తెలీదా! వద్దన్నయ్యా! వద్దు. తెలిసి, తెలిసి నాకొడుక్కి నేను దూరంకాలేను.

అమ్మా! ఈ మూఢనమ్మకాలు ఏంటమ్మా! నువ్వొకాదంటే దాన్ని ఎవరు పెళ్ళిచేసుకుంటారు చెప్పమ్మా! దీనంగా రెండుచేతులు పట్టుకొని బ్రతిమలాడేడు. ఎన్ని విధాల బ్రతిమాలినా ఒప్పుకోలేదు.

అప్పుడే అటువచ్చిన జ్యోతి ఆ సంభాషణా అంతా విని తనగదిలోకి వెళ్ళి వెక్కి, వెక్కి, ఏడుస్తూ కూర్చొంది.

శ్రీధర్, జ్యోతికోసం చూసి, చూసి ఆమె రూమ్ వేపు వెళ్ళేడు. అంతవరకూ హుషారుగా వున్న జ్యోతి కంటి తడిపెట్టినందుకు బాధపడుతూ_

ఏం జరిగింది జ్యోతీ! ఇంతవరకూ సరదాగా వుండి ఇప్పుడేం జరిగింది? చెప్పు జ్యోతీ! బ్రతిమలాడేడు.

జరిగిన సంగతి చెప్పింది. శ్రీధర్ గట్టిగా నవ్వేడు. ఆదేంటి బావా! నీకు కూడా నామీద నమ్మకం పోయింది కదూ. నానుంచి మీ అమ్మ నీకు దూరం అవుతుందని అనుకొంటూ ఏడవలేక నవ్వుతున్నావు కదూ! చెప్పుబావా!

పిచ్చిజ్యోతీ! నీవు కూడా ఆ మూఢనమ్మకాలు ఉన్నాయా? నాకేం అటువంటి నమ్మకాలు లేవు. తప్పకుండా నిన్నే చేసుకుంటాను. ఆ నమ్మకాలని వమ్ము చేస్తాను, ఏదీ ఒక్కసారి నవ్వు .

జ్యోతి చిరునవ్వు నవ్వింది. ఆమె ఆనందానికి అవధులు లేవు.

జ్యోతీ! నేను రేపు విజయవాడ వెళ్ళాలి ఇప్పుడే టెలిగ్రామ్ వచ్చింది.

బావా! నిజంగానా! నువ్వు లేందే నే నుండలేను బావా! నేనూ నీతోటే వస్తాను.

వొద్దు... జ్యోతీ! నేను వస్తుంటాను కదా? నేను అక్కడికివెళ్లి అమ్మచేత ఒప్పించి తప్పకుండా మన పెళ్ళి ఈ సంవత్సరం జరిగే ఏర్పాట్లు చేస్తాను. మరి నేను వెళ్ళి వస్తాను.

♦ ♦ ♦ ♦

శ్రీధర్. డాక్టరు వృత్తిరీత్యా విజయవాడ వెళ్ళిపోయేడు. తల్లిని ఎన్నిపాదాల బ్రతిమలాడినా లాభం లేకపోయింది.

అమ్మా! మన మూఢనమ్మకాలతో జ్యోతి జీవితం నాశనం అవవలసిందే కదు! వొద్దమ్మా! జ్యోతిని నేను తప్పకుండా చేసుకుంటాను.

తల్లి అంగీకరించలేదు. జ్యోతికి రాయలేక కుమిలిపోతూ లెటర్ రాసేడు.

♦ ♦ ♦ ♦

మాధవీ! జ్యోతి జీవితం నాశనం కావటానికి మొట్ట మొదటి మెట్టు నాదే...ఆ తరువాత మామయ్య జ్యోతికి ఎన్నో సంబంధాలు చూసేరు. అవి ఏమీ కుదరలేదు. కొన్నాళ్ళకు మా అమ్మకూడా పోయింది. ఆ తరవాత మామయ్యని ఒప్పించి జ్యోతిని చేసుకుందామని వాళ్ళ వూరు వెళ్ళేను, ఎక్కడా లేరు. ఆ రోజునుంచి ఎన్నాళ్లో ప్రయత్నించేను లాభం లేకపోయింది. ఆ తరువాత ఏం జరిగిందో కూడా నాకు తెలీదు. నిన్న డిస్పెన్సరీ మూసి అలా ఏమీ తోచకపోతే 'సీషోర్'కి వెళ్లేను. ఒక స్త్రీ ఆత్మహత్య చేసుకుంటున్నది కదా అని రక్షించేను మాధవి. కాని నాజ్యోతి ఆత్మహత్య చేసుకుంటుందని తిరిగి ఆమెను చూస్తానని కూడా అనుకోలేదు. ఇప్పుడు ఆమె ముఖం ఎలా చూడను.

శ్రీధర్!......అలా బాధపడితే లాభంలేదు. మిగిలిన కథ ఎలా జరిగిందో తెలుసుకొని ఆమెకు మళ్ళీ ప్రాణం పొయ్యాలి, మొగాడివయి. అందునా డాక్టరువయి ఒక అనాథని రక్షించుకో లేకపోతే ఎలా?

అవును మాధవి! తప్పకుండా నాజ్యోతిని బ్రతికించుకుంటాను తన జీవితం ఎందుకు నాశనమయిందో తెలుసుకుంటాను.

మాధవీ!...నీకు అన్యాయం చెయ్యలేను.

శ్రీధర్!...ఒక స్త్రీకి సహాయంచేసి ఆమె జీవితం నిలబెట్టటమే నా లక్ష్యం. జరిగింది కలగా అనుకో ఆమెను తప్పకుండా రక్షించు.

మాధవీ!...మాధవీ!... తెల్లబోయాడు శ్రీధర్.

♦ ♦ ♦ ♦

సాయంత్రం 8 గం॥ అయింది. డాక్టర్ జ్యోతివార్డుకి వెళ్ళేడు. అప్పుడే లేవటానికి ప్రయత్నిస్తున్న ఆమెను తన చేతిని ఆధారంగా జాపేడు.

చేయి పట్టుకొని తలపైకెత్తిన జ్యోతి కొన్నిక్షణాల పాటు చూసి ఒక్కసారిగా డాక్టర్ అనబోయి బావా! గట్టిగా అరచింది.

జ్యోతీ! దీనంగా అన్నాడు తలవాల్చుకుంటూ.

వొద్దు బావా! ఈ జ్యోతి ఎప్పుడో ఆరిపోయింది. ఇంకా వెలిగించాలని ఎందుకు ప్రయత్నిస్తావు. వొద్దు బావా! వొద్దు నన్ను తాకకు. నేను ఒకరికి అర్థాంగినై ఇప్పుడు తల్లిని కాబోతున్నాను. నా బ్రతుకు సర్వనాశనం అయింది బావా! చావలేక బ్రతుకుతున్నాను అని కన్నీళ్ళు పెట్టుకుంది.

నన్ను క్షమించు జ్యోతీ! ఇప్పటికైనా మించిపోయింది లేదు. నిన్ను తప్పకుండా బ్రతికించుకుంటాను. నాదాన్నిగా చేసుకుంటాను. ఆవేశంలో తను ఏం మాట్లాడుతున్నాడో కూడా అనుకోలేదు. జ్యోతి జరిగిపోయింది కల అనుకో. నీ జీవితం ఇలా ఏ విధంగా మలుపు తిరిగింది. దానికి కారణం ఎవరు చెప్పుజ్యోతీ!

వద్దుబావా! ఒకరిని అని లాభంలేదు. నా నుదుట రాసినరాత తప్పించలేరు కదా!

శ్రీధర్ ఎన్నివిధాల ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఎలాగయినా జరిగిన విషయం తెలుసుకొని జ్యోతికి వెలుగును ఇయ్యాలని నిశ్చయించుకున్నాడు.

♦ ♦ ♦ ♦

ఉదయం 6 గం. అయింది. శ్రీధర్ 22 వ వార్డుకి వెళ్ళేడు. బెడ్ ఖాళీగా వుంది, ప్రక్కన టేబిల్ మీద ఫేను గాలికి కాగితం రెపరెప లాడుతుంది. డాక్టర్ వణికే చేతులతో తీసి చదవటం ప్రారంభించేడు.


భావా!__

నా ఈకథ తెలుసుకొని నన్ను బ్రతికించి నీ దానిగా చేసుకుంటావని అన్నావు ఆ అదృష్టం లేదు బావా! ఇన్నాళ్లు నీకు పెళ్ళి అయి వుంటుందని అనుకున్నాను మొన్న నీ వెంటవచ్చిన మాధవిని చూసి భ్రమపడ్డాను, ఇంతకాలం నువ్వు నాగురించి ఉన్నందుకు నేను చాల అదృష్టవంతురాలను. కానీ అది నాకు నెరవేర్చుకునే అర్హత లేదు. నాన్నగారు ఎన్నో సంబంధాలు చూసేరు. అందరూ అత్తయ్యలాగే తప్పించుకున్నారు. నాన్నగారు ఎన్నో రోజులవరకూ నీ వుత్తరంకోసం ఎదురు చూసేరు. చివరకు మిగిలింది నిరాశే. దాంతో ఆయనకు నామీద విహ్యభావం కలిగినది. నిరశనగా చూసేరు. ఆయన్ని బాధపెట్టలేక ఆత్మహత్య చేసుకుందామని ఇల్లు విడచి బయట ప్రపంచంలోకి వచ్చేను. అక్కడ కూడా భగవంతుడు నాకు అగ్ని పరీక్ష పెట్టేడు. దాంట్లోకూడా ఓడిపోయాను. మంచి మాటలు చెబుతూ నా జీవితంతో చెలగాటం ఆడి నా జీవితం నాశనంచేసి వెళ్లిపోయేరు. దిక్కులేని దాన్నయిపోయాను. అందుకు ఆత్మహత్యకు తెగించేను. కానీ ఆ రోజు నువ్వుచేసిన మేలు ఎన్నిజన్మలకయినా మరచి పోలేను బావా! ఇప్పుడు నేను బ్రతికి వుండి లాభంలేదు. నాకు పుట్టబోయే పాపను ఏవిధంగా పెంచుతాను. నాకు నువ్వు వెలుగునిచ్చి నీ అర్ధాంగిగా చేసుకుంటానని అన్నావు. ఆ అదృష్టం ఈ జన్మలో లేదు. నన్ను పూర్తిగా మరిచిపో. ఈ జ్యోతి ఈ రోజుతో పూర్తిగా ఆరిపోయింది. నాగురించి వెతకటానికి ప్రయత్నించకు ఈ వుత్తరం చేరేసరికి ఈ జోతి పైలోకంలో ఉంటుంది. నువ్వు మాధవిని తప్పకుండా పెళ్లిచేసుకో. నాగురించి నీ జీవితం మోడువారనియ్యకు. ఆమెకు నీలో స్థానం ఇవ్వు ఇదే ఆఖరి సారిగా కోరుతున్నాను.

నిర్భాగ్యపు జీవి
'జ్యోతి'

శ్రీధర్ వుత్తరం పూర్తిచేసి మాధవీ......మాధవీ నాజ్యోతి ఆరిపోయింది. ఇక జ్యోతి లేదు మాధవీ! అటూ అరిచాడు.






## భరణి పిక్చర్సు చిత్రం

ప్రముఖ నటి పద్మశ్రీ భానుమతి దర్శకత్వాన భరణి పిక్చర్స 19 వ చిత్రం నిర్మాణం శరవేగంతో సాగుతోంది.

భరణి స్టూడియోస్‌లో అక్టోబరు 6 నుంచి 14 వరకు, 22 నుంచి 24 వరకు నిర్విరామంగా షూటింగ్ జరిగింది:

'మానస సంచరరే'

సోలో పాటను మధుర గాయని శ్రీమతి భానుమతి ఆలాపించగా ఆమెపై రమ్యంగా చిత్రీకరించారు.

'సరిగమపద...పాటపాడాలి
పాటలోనే పాఠాలన్నీ నేర్చుకోవాలి
పశువులనైనా_శిశువులనైనా
పాములనైనా_జో కొట్టేది
చల్లనిగీతం...సనిదప మగరిస...'

గీతిని_మానసోల్లాసంగా పాడినభానుమతి పైనా_బేబీ పద్మ మొదలగు బాలతారలపైనా చక్కగా సెల్యులాయిడ్ పై మలిచారు.

ఈ షెడ్యూలులో భానుమతి, నాగభూషణం, నాగయ్య, మిక్కిలినేని, ధూళిపాళ, కుమారి టి. పద్మిని పాల్గొన్న కొన్ని రసవత్తర సన్నివేశాలను దర్శకురాలు భానుమతి ప్రతిభావంతంగా చిత్రీకరించారు.

దాదాపు నాలుగురీళ్లు పూర్తయిన ఈచిత్రంషూటింగ్ తిరిగి నవంబరు రెండు వరకు, పదమూడునుంచి పంధొమ్మిదివరకు జరుగనుంది.

తారాగణం: భానుమతి, నాగయ్య, కృష్ణ, నాగభూషణం, కృష్ణంరాజు, ధూళిపాళ, మిక్కిలినేని, సాక్షి రంగారావు, కుమారి టి. పద్మిని, సూర్యకాంతం, ఛాయాదేవి, నూతననటి రాజ్యలక్ష్మి మొదలగువారు...

కథ, స్క్రీన్ ప్లే: దర్శకత్వం, భానుమతి. సంగీతం, భానుమతి, సత్యం. ఛాయ, లక్ష్మణ్ గోరే. స్టుడియో, భరణి స్టుడియోస్. విడుదల, నవయుగ.